క్లుప్తంగా

హైకోర్టు న్యాయమూర్తికి వినతి



పోస్టుకార్డులతో విద్యార్థులు

రాయికల్: కోర్టు పరిధిలో ఉన్న తెలుగు, హిందీ భాషా పండితుల సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో తెలుగు, హిందీ అధ్యాపకులు తమకు బోధన నిలిపివేశారన్నారు. న్యాయస్థానంలో వారి సమస్యను పరిష్కరించాలని కోరుతూప్రధానన్యాయమూర్తికి సోమవారం రామాజీపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థులు పోస్టు కార్డు ద్వారా సమస్యను వివరించారు.

ఉపాధ్యాయుడికి అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న జగన్‌మోహన్

జగిత్యాలరూరల్: విద్యారంగంలో విశిష్ట సేవలందించిన జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామ శివారులోని తెలంగాణ స్టేట్ మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న టీజీటీ సోషల్‌స్టడీస్ టీచర్ జగన్‌మోహన్‌కు ఇంటర్నేషనల్ ఎక్స్‌క్లూజీవ్ స్టార్ అవార్డు అందించారు. ఈనెల 11న పొట్టి శ్రీరాములు జిల్లా తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆడిటోరియంలో వంశీ ఈవెంట్స్ మోర్ట్ ఫౌండేషన్ వారు ఈ అవార్డును అందించారు. నిర్వాహకులు వంశీకృష్ణ, డాక్టర్ అంబెడ్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఇబ్రహీంపట్నం: చిన్నపిల్లలకు తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ అన్నారు. సోమవారం అంగన్‌వాడీకేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం పిల్లల బరువు, ఎత్తు, కొలతలు రికార్డులో నమోదుచేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం భవానీ, అంగన్‌వాడీ టీచర్ రాధ, ఆశవర్కర్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

శివదీక్షాపరుల శోభాయాత్ర



ఊరేగింపులో పాల్గొన్న శివదీక్షాపరులు

కథలాపూర్: మండలకేంద్రంలో సోమవారం శివదీక్షాపరులు శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవ విగ్రహంతో ప్రత్యేక వాహనంలో గ్రామంలోని ప్రధానవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. శివదీక్షాపరులు భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పంటను పరిశీలిస్తున్న ఏవో ముక్తేశ్వర్

రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఏవో ముక్తేశ్వర్ ఆధ్వర్యంలో పంటపొలాలను సందర్శించారు. చీడపీడల యజమాన్యంపై రైతులకు వివరిస్తూ నివారణపై సూచనలు చేశారు. ఏఈవో మతాయి, రైతులు నాగిరెడ్డి రవీందర్‌రెడ్డి, బోడుగం నరేందర్‌రెడ్డి,రాజు, అంజన్న, పటేల్, గోపాల్, కొయ్యడి మనోజ్, జిల్లాల గంగారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు వెచ్చిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర ప్రవీణ్, నాయకులు ఆనందరావు, శేఖర్, రాంకిషన్, సంజీవ్, మహేశ్, రామస్వామి, గంగారెడ్డి పాల్గొన్నారు.

పరిహారం అందించేదెప్పుడో?

- సిరికొండ– తక్కళ్లపెల్లి కొత్తరోడ్డు భూనిర్వాసితుల గోడు
- జాప్యంతో బాధిత రైతుల్లో ఆందోళన



సిరికొండ– తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణంలో కోల్పోతున్న భూమి

కథలాపూర్: నిర్మాణాల్లో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు పరిహారం ఇచ్చి.. వారు అంగీకరించాకే ఆ భూముల్లో పనులు చేయాలని ప్రభుత్వ నిబంధనలున్నాయి. కానీ కథలాపూర్ మండలం సిరికొండ– తక్కళ్లపెల్లి వాగుపై వంతెన నిర్మాణం, వంతెన నుంచి కొత్త రోడ్డు నిర్మాణం పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించడంలో జాప్యంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడాలంటే తాము భూములు ఇచ్చేందుకు సిద్ధమని, ప్రభుత్వం స్థానిక భూముల పరిస్థితులను బట్టి పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం, అధికారులు చొరవచూపి పరిహారం త్వరగా మంజూరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ. 6 కోట్లతో వాగుపై బ్రిడ్జి నిర్మాణం

కథలాపూర్ మండలకేంద్రం నుంచి సిరికొండ గ్రామం మీదుగా తక్కళ్లపెల్లి గ్రామానికి రోడ్డుసౌకర్యం కల్పించాలంటే వాగుపై బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరి. ఏళ్లుగా పాలకులు హామీలు ఇచ్చి పట్టించుకోలేదు. ఎట్టకేలకు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 6 కోట్లు నిధులు మంజూరయ్యాయి 2016 అక్టోబర్‌లో పనులకు ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. బ్రిడ్జి నుంచి ఓవైపు సిరికొండ గ్రామానికి వెళ్లే రోడ్డుకు, మరోవైపు తక్కళ్లపెల్లి గ్రామానికి వెళ్లేరోడ్డుకు అనుసంధానం చేయాల్సి ఉంది. కొత్తగా ఏర్పాటుచేసే రోడ్డులో పలువురు రైతులకు చెందిన సుమారు 5.40 ఎకరాల భూములు కోల్పోతున్నారు. అధికారులు సర్వేచేసి రోడ్డులో కోల్పోయే భూములకు హద్దులు నిర్ణయించారు. కానీ భూనిర్వాసితులకు పరిహారం ఎంత ఇస్తారు.. ఎప్పుడు ఇస్తారనే విషయంలో స్పష్టత లేక బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. బ్రిడ్జి పనుల్లో భూములు పోతాయని భావించి అందులో పంటలు సాగుచేయడం లేదని రైతులు అంటున్నారు. అధికారులు పరిహారం విషయంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని బాధిత రైతులు వాపోతున్నారు.

పరిహారం త్వరగా ఇవ్వాలి



సిరికొండ– తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య వాగు ఉంది. గతంలో ఎడ్లబండ్ల బాట వేరే రూట్‌లో ఉండేది. వాగుపై వంతెన నిర్మిస్తున్నారు. వంతెన నుంచి పాత రోడ్డుకు కలపాలంటే మా భూముల్లో నుంచి రోడ్డు వేస్తామన్నారు. భూములను నమ్ముకొని జీవిస్తున్నాం. వంతెన పనులు పునఃప్రారంభిస్తామనడంతో మా భూమిలో ఈ సీజన్‌లో వరిపంట వేయలేదు. త్వరగా పరిహారం చెల్లించాలి.

– అల్లకొండ లింగయ్య, భూనిర్వాసితుడు, తక్కళ్లపెల్లి, కథలాపూర్

సమస్య పరిష్కరిస్తాం



సిరికొండ– తక్కళపెల్లి గ్రామాల మధ్య రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల వివరాలు సేకరించాం. భూనిర్వాసితులతో సమావేశం నిర్వహించి సమస్యను వివరించి నోటిఫికేషన్ ఇచ్చాం. ఆర్‌అండ్‌బీ శాఖకు పరిహారం విషయంలో నివేదిక పంపించాం. భూనిర్వాసితులకు పరిహారం అందించే విషయంపై నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహిస్తున్నాం.

– వినోద్‌కుమార్, ఆర్డీవో, కోరుట్ల

జ్యోతి హైస్కూల్‌లో రేడియో దినోత్సవం



రేడియో జాకీలుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

జగిత్యాలటౌన్: జగిత్యాల పటణంలోని జ్యోతి హైస్కూల్‌లో ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా సోమవారం ఎఫ్ఎం రేడియోహౌజ్‌ను ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులే రేడియో జాకీలుగా మారి తోటి విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా జరిగే విషయాలపై ప్రతీరోజు అవగాహన కల్పిస్తున్నారు. ఇంగ్లిష్ లెర్నింగ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఇంగ్లిష్‌భాషపై పట్టుసాధించేందుకు సెమీనార్లు నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీయడం, ఇతరులతో ఇంగ్లిష్‌లో ఎలా మాట్లాడాలి అనే అంశంపై ప్రత్యేక శ్రద్ధచూపుతున్నారు. నృత్య, నాటికరూపంలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరిస్తున్నారు. మిషన్ టూ ఎక్స్‌ప్లోర్ ద వర్డ్ అనే ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను మాట్లాడించి వారిలో ఆత్మవిశ్వాసం పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు తెలిపారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు విద్యార్థులు ఇంగ్లిష్‌లో మాట్లాడే విధానానికి ముగ్ధులయ్యారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికారావు, అజిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



కోస్నూర్‌పల్లెలో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ

ధర్మపురి: ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జెడ్పీటీసీ బత్తిని అరుణ తెలిపారు. మండలంలోని కోస్నూరుపల్లెలోని సర్పంచ్ ఎన్నం లక్ష్మారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే ఆయిల్ పామ్ పంటలపై రైతులు దృష్టిసారించాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సొల్లు భీమయ్య, జైనా పీఏసీఎస్ చైర్మన్ నరేస్, ఏడీఏ రాంచందర్, ఏవో చంద్రదీపక్ ఉన్నారు.

మేడిపెల్లి: మండలంలోని మన్నెగూడెంలో ప్రభుత్వం సరఫరా చేసిన ఆయిల్‌పామ్ మొక్కలను అధికారులు, ప్రజాప్రతినిధులు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతు బుచ్చి గంగారాంకు చెందిన భూమిలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటించారు. గ్రామంలో 70 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కల సాగుకు రైతులు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏఈవో సురేందర్, హెచ్‌ఈవో అన్వేశ్, రైతులు పాల్గొన్నారు.

సమస్యల ప్రస్తావనే తప్ప పరిష్కారామేది?

- మండల సభలో సభ్యుల వాదన
- పనులు చేసినా బిల్లులు రాలేదని ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

వెల్గటూర్: సర్వసభ్య సమావేశంలో కేవలం సమస్యలు తెలపడమే తప్ప పరిష్కారాలకు నోచుకోవడం లేదని సభ్యులు ఆవేదన చెందుతున్నారు. వెల్గటూర్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కూనమల్ల లక్ష్మి అధ్యక్షతన సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు మండలంలోని సమస్యలపై ఏకరువుపెట్టారు. మన ఊరు మనబడితో పాటు పలు అభివృద్ధి పనులు చేపించి ఆరునెలలు గడిచినా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని, రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ఏమైందని, అలాగే యువతకు ఉపాధి కల్పించే ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం లేదని, సబ్సిడీ రుణాలు కేవలం ధనికులకు మాత్రమే వర్తిస్తున్నాయని, పేదలకు సబ్సిడీరుణాలు అందడం లేదని వీటిపై అధికారులు దృష్టిసారించాలని కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబుఅన్నారు. నీటి ట్యాంకుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో గ్రామంలో మిషన్ భగీరథ నీరు పూర్తిగా అందడం లేదని, కొత్త ట్యాంకులు నిర్మించాలని, వేసవి సమీపించిన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాత గూడూర్, ఎండపల్లి సర్పంచులు జగదీశ్వర్‌రెడ్డి, జలేందర్‌రెడ్డి కోరారు. పాఠశాలల పరిధిలోని విద్యుత్ లైన్లను మార్చాలని, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో షుగర్ టెస్టింగ్ కిట్లు సరిగా పనిచేయడం లేదని, తప్పుగా చూపిస్తుండడంతో పేషెంట్లు ఆందోళన చెందుతున్నారని పలు సమస్యలు ప్రస్తావించారు. ఉపాధిహామీలో భాగంగా కొత్తపేటలో మూడేళ్ల క్రితం 8 మంది లబ్ధిదారులు నిర్మించిన పశువుల షెడ్లకు సాంకేతిక కారణాల సాకుతో వారికి పేమెంట్లు నిలిపివేశారన్నారు. వారు మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా డబ్బులు చెల్లించడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై స్పందించిన ఎంపీపీ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎంపీడీవో సంజీవరావు, తహసీల్దార్ రమేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొలస్తేశ్వరస్వామి జాతర ఏర్పాట్లు పూర్తి



కమిటీ సభ్యులతో సమావేశమైన తహసీల్దార్

జగిత్యాలరూరల్: పొలస్తేశ్వరస్వామి జాతరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల రూరల్ తహసీల్దార్ నవీన్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆలయకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులకు పార్కింగ్ స్థలంతో పాటు దర్శనంకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఆలయ చైర్మన్ మర్రిపల్లి కొండాల్‌రావు, ఈవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలి

రాయికల్: మండలంలోని కొత్తపేట నాగాలయంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ అనిల్ అన్నారు. సోమవారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ ఎస్సై కిరణ్‌కుమార్, సర్పంచులు రాజేశం, తిరుపతి వెంకమ్మ, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్, ఈవో విక్రమ్ పాల్గొన్నారు.

వరద కాల్వనీటితో అయితిపల్లి చెరువులు నింపాలి

పెగడపల్లి: వరద కాలువ నుంచి నీటిని విడుదల చేసి మండలంలోని అయితిపల్లి చెరువులను నింపాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ అధికారులను కోరారు. పెగడపల్లిలో సోమవారం ఆయన మాట్లాడుతూ నాన్ ఆయకట్టు ప్రాంతమైన అయితిపల్లి రైతులు స్థానిక చెరువుల నీటి ఆధారంగా యాసంగిలో వరి సాగుచేశారని ప్రస్తుతం చెరువులో నీటినిల్వలు తగ్గుముఖం పడుతుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి గంగాధర మండలంలోని బూరుగుపల్లి వరద కాల్వకు ఏర్పాటుచేసిన తూము నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటా వివరించాలి

జగిత్యాలరూరల్: కేంద్రపథకాలు ఇంటింటా వివరించాలని బీజేపీ జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్ అన్నారు. సోమవారం జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి శక్తికేంద్రం ఇన్‌చార్జి పూదరి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బీజేపీ కార్యకర్తలు ఇంటింటా వివరించాలన్నారు. జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్దగంగారాం, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ కొక్కుల గణేశ్, మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, నాయకులు రమేశ్, భరత్, శేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కథలాపూర్: మండలంలోని అంబారిపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో జనార్దన్, ఎంపీవో గంగాధర్, ఏపీవో రాజేందర్ సోమవారం పరిశీలించారు. ఉపాధిహామీ పనులు, వన నర్సరీలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీచేశారు. గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది సకాలంలో గ్రామానికి వస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ గోపు శ్రీనివాస్, కార్యదర్శి మహేశ్ వెంట ఉన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న ప్రిన్సిపాల్



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నాగసుధారాణి

జగిత్యాలరూరల్: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థి బత్తెపు అఖిల జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నారాయణ తెలిపారు జగిత్యాల జిల్లాకేంద్రం నుంచి అఖిల జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుల్తానా, కో–ఆర్డినేటర్ జ్యోతిలక్ష్మి, ఎగ్జామినేషన్ కో–ఆర్డినేటర్ శంకరయ్య, క్లబ్ సెక్రటరీ సత్యప్రకాశ్, డాక్టర్ ఎడ్మల శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పడాల తిరుపతి, కిరణ్మయి, స్వరూపరాణి, రహీం, శ్రీనివాస్, మానస, రజిని పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈనెల 5న జరిగిన అండర్ 10 జూనియర్ విభాగంలో జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థి అనుదీప్తి సెకండ్ ప్రైజ్ సాధించింది. ప్రిన్సిపాల్ నాగసుధారాణి, పీడీ వినిత్ అభినందించారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

రాయికల్: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు సోమవారం రాయికల్ పట్టణంలోని 4వ వార్డులో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు మహేందర్, సాయికుమార్, డాక్టర్ రేవతి, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, అధికారులు పోశయ్య, ప్రత్యూష పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగులో 'కంటివెలుగు' వైద్యశిబిరాన్ని జిల్లా సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీడీవో నీరజ ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ బీమారెడ్డి, ఎంపీటీసీ గడికొప్పుల మాధురి, సింగిల్‌విండో చైర్మన్ జగన్ మోహన్‌రావు, వైద్యాధికారి యాస్మిన్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రవైద్య శిబిరం

రాయికల్: మండలంలోని చింతలూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించా రు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యులు 182 మందికి వైద్యపరీక్షలు చేసి 54 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు గుర్తించారు. సర్పంచ్ అనుపురం శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, భూపతిపూర్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, డీసీ బత్తిని భూమయ్య, అధ్యక్షుడు ఎద్దండి దివాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రంజిత్ కుమార్, కోశాధికారి కడకుంట్ల నరేశ్, ఉపాధ్యక్షుడు మచ్చ శేఖర్, సభ్యులు కాటిపల్లి రాంరెడ్డి, నిమ్మల వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పల్లె నిద్రతో ప్రజలకు మరింత చేరువ

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



పోతారంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

సారంగాపూర్: మీరు నేను కార్యక్రమం ద్వారా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికే పోతారం గ్రామంలో పల్లె నిద్ర చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. పోతారంలో నిద్రచేసిన ఎమ్మెల్యే సోమవారం ఉదయం 6 గంటలకే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా వారి పిల్లల చదువులు, వ్యవసాయం, ఆరోగ్య సమస్యలు, ఇతర వ్యవహారాలపై అడిగి తెలుసుకున్నారు. ఉదయం పలుచోట్ల గ్రామస్తులు చలిమంటలు కాగుతుంటే వారితో చలికాగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోతారం జీపీ, బట్టపల్లి మహిళా సంఘం భవనంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మీరు నేను కార్యక్రమం ప్రతీ ఒక్కరికి సమయం కేటాయించి వారి సమస్యలు పరిష్కరించడానికి దోహదపడిందన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే సంజయ్ పోతారంలో ఇంటింటికీ వెళ్లిన తర్వాత ఏర్పాటుచేసిన సభకు జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే మాట్లాడుతు.. వ్యవసాయానికి అందించే విద్యుత్ విషయంలో రైతులు వారంరోజులుగా ఇబ్బందిపడ్డారని, ప్రస్తుతం సమస్య పరిష్కారమైందన్నారు. ఈ సందర్భంగా బట్టపల్లి మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. పోతారం, సారంగాపూర్, బట్టపల్లి గ్రామంలో రూ. 10లక్షలతో ఏర్పాటుచేస్తున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

దుబ్బరాజన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల క్యాలెండర్‌ను జెడ్పీచైర్‌పర్సన్ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం దుబ్బరాజన్న ఆలయ రెన్నోవేషన్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, ఎంపీపీ కోల జమున, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంపివో శశికుమార్‌రెడ్డి, ఈవో కాంతారెడ్డి, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, సర్పంచ్‌లు గుర్రాల రాజేందర్‌రెడ్డి, ఢిల్లీ రామారావు, అర్రై లక్ష్మీ, ఎంపీటీసీ జోగినపల్లి సుధాకర్‌రావు, విండోచైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో

జగిత్యాలరూరల్: జగిత్యాల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శైలజరాణి సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

తీర్థప్రసాదాలు అందజేత...

జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేటలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బక్కన్న, ఎంపీటీసీ మల్లారెడ్డి, సర్పంచ్ గంగాధర్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లకు నేతల విరాళం

కథలాపూర్: మండలంలోని పోతారం గ్రామంలో వచ్చేవారం జరిగే లొంక రామేశ్వరస్వామి జాతర ఉత్సవాలకు పలువురు నేతలు విరాళం అందించినట్లు సర్పంచ్ ధర్మపురి జలేందర్ సోమవారం తెలిపారు. వేములవాడకు చెందిన ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ 20 క్వింటాళ్ల బియ్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ 5 క్వింటాళ్ల బియ్యం, బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ రూ. 5వేలు, పోతారం గ్రామానికి చెందిన గుగ్గిల్ల చిన్నరాజం బ్రదర్స్ 8 క్వింటాళ్ల బియ్యం అందించినట్లు పేర్కొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీపై స్పష్టత ఇవ్వాలి

మెట్‌పల్లి: జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం కేసీఆర్ ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణపై స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరం డిమాండ్ చేశారు. చక్కెర ఫ్యాక్టరీని తెరవాలని ఈ ప్రాంత రైతులు ఎన్నోఏళ్లుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొండగట్టుకు వస్తున్న సీఎం దీనిపై ప్రకటన చేయాల్సిన అవసరముందన్నారు. కొండగట్టుకు రూ.100 కోట్లు మంజూరు చేశామని చెబుతున్న ప్రభుత్వం. ఆ నిధులతో ఏ పనులు చేపట్టనుందే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

డయాలసిస్ సేవలు ప్రారంభం

ధర్మపురి: డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కోరారు. ఈ సందర్భంగా ధర్మపురి ప్రభుత్వాస్పత్రిలో సోమవారం సేవలను ప్రారంభించారు. ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేశామన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేష్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899